




తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460




# ఎకో,టెంపుల్ టూరిజంగా ఖిలా వరంగల్



**-కాకటియుల కాలం నాటి 20 గుళ్లను భక్తులు దర్శనం చేసుకునేలా అభివృద్ధి చేస్తాం...**
**-రాష్ట్ర ముఖ్యమంత్రి చే సెప్టెంబర్ 9న మ్యూజియం ప్రారంభానికి చర్యలు....**

**-నగర మేయర్, జిల్లా కలెక్టర్,మున్సిపల్ కమిషనర్, డీఎఫ్ఓ తో కలసి సంబంధిత శాఖల అధికారులతో ఖిలా వరంగల్ ప్రాంతంలో రాష్ట్ర దేవదాయ,అటవీ,పర్యావరణ శాఖ కొండ సురేఖ.పరిశీలన...**

**వరంగల్ జిల్లాబ్యూరో తరంగాలు:** ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో, టెంపుల్ టూరిజం గా అభివృద్ధి చేస్తామని అందుకు ప్రణాళికలు రచించాలని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ అధికారులను ఆదేశించారు.మంత్రి కొండ సురేఖ ఆదివారం గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి,కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యుఎంసి కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖడే, జిల్లా అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్ తో కలసి ఖిలా వరంగల్లోని రాతి కోట ఉత్తర ద్వారం,ఏకాశీల క్రీడా మైదానం, అగర్త చెరువు మత్తడి, అగర్త చెరువు, లక్ష్మీ పత్రి గండి త్రికుటాలయాన్ని, పురావస్తు శాఖ మ్యూజియం, శంభుని గుడి ప్రాంతాలను పరిశీలించి ఏకో టూరిజం తో పాటు

2



# నేటి ప్రజావాణి రద్దు

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



**వరంగల్ జిల్లా బ్యూరో తరంగాల:** వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం (5.8.2024 తేదీన) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా నేడోక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 5 నుండి 9 వరకు నిర్వహించే స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాల్లో అధికారులు,సిబ్బంది నిమగ్నమై ఉన్నందున ప్రజావాణి కార్యక్రమం రద్దు చేసినట్లు పేర్కొన్నారు.ఇట్టి విషయాన్ని గమనించి జిల్లా నుండి ప్రజలు ఫిర్యాదులు ఇచ్చుటకు కలెక్టరేట్ కార్యాలయానికి రాకూడదని కలెక్టర్ ఆ ప్రకటనలో కోరారు.

## సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికిచేరేలా

# అధికారులు పని చేయాలి



**తరంగాలు ప్రతినిధి/గోవిందరావుపేట:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రతి సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా అధికారులు పని చేయాలని మంత్రి సీతక్క అన్నారు. ఆదివారం గోవిందరావుపేట

2

# ఉద్యోగాల క్యాలెండర్ కాదు..! ఉత్తుత్తి క్యాలెండర్..!!

**-నిరుద్యోగ యువత అధైర్యపడొద్దని,వారికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది...**
**-బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఏనుగుల రాకేష్ రెడ్డి...**

**తరంగాలు/హైదారాబాద్:** మైసూర్ బజ్జీలో బజ్జీ ఉంటుంది.. బొంబాయి రవ్వలో రవ్వ ఉంటుంది.. కానీ కాంగ్రెస్ ఇచ్చిన జాబ్ క్యాలెండర్ లో ఎలాంటి జాబ్స్ లేవు. అది ఉద్యోగాల క్యాలెండర్ కాదు. ఉత్తుత్తి క్యాలెండర్

2



## బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు పంపిణీ

**తరంగాలు ప్రతినిధి/రాయపర్తి:** ఇటీవల రాయపర్తి మండలం ఘటికల్లు గ్రామానికి చెందిన నరసింహుల సోమయ్య (60)అనారోగ్యంతో మృతి చెందాడు.ఈ విషయం తెలుసుకున్న ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరిపాటి శ్రీనివాస్ రెడ్డి బాధిత కుటుంబానికి 75 కిలోల బియ్యం, 15 కేజీల నూనె పీపా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇల్లంద మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ ముద్రబోయిన వెంకన్న, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి,మహిళ అధ్యక్షురాలు మూనీత ,ఎన్ఎస్యు పిహెచ్సి సుధాకర్,వరంగల్ జిల్లా ఎస్సీఎల్ ఉపాధ్యక్షుడు గబ్బెడ్డ బాబు, కోలా సంపత్, గ్రామ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉండాలి

**●ప్రతి సోషల్ మీడియా వారియర్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి...**
**●అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్తకు చేరవేయాలి...**
**●డిసిసి జనగామ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి...**



**తరంగాలు ప్రతినిధి/జనగామ:** గ్రామ, మండల, జిల్లా ప్రతి కన్వీనర్ సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉండాలని డిసిసి జనగామ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి అన్నారు.జనగామ జిల్లా సోషల్ మీడియా జిల్లా అధ్యక్షులు దాసరి క్రాంతి ఆధ్వర్యంలో జరిగిన సోషల్ మీడియా కన్వీనర్ల సమావేశానికి ముఖ్య అతిథిగా డిసిసి జనగామ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వ్యక్తిగత మరియు వృత్తి జీవితంలో ప్రధాన అంశంగా మారిందన్నారు.ఇది పరస్పర చర్య,సమాచార వ్యాప్తి మరియు నెట్వర్కింగ్ కోసం ఒక వేదికగా పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా రాజకీయ పార్టీలు వివిధ ప్రయోజనాల కోసం, ప్రచారం కోసం ఫేస్ బుక్, ఇన్స్టాగ్రాం , ట్విట్టర్, వాట్సప్ ముఖ్యంగా ఉపయోగిస్తున్నామని అన్నారు.ఒక్కపుడు ప్రజలకు మనం చేస్తున్న కార్యక్రమం గురించి చెప్పాలి అంటే పత్రికల్లో ప్రచురిస్తే తెలిసేది, కానీ ఇప్పుడు ఉన్న మన డిజిటల్ కాలంలో సోషల్ మీడియా ద్వారా సెకండ్లలో సమాచారం

2

# ఖిలా వరంగల్ ప్రాంతాన్ని ఎకో,టెంపుల్ టూరిజం గా అభివృద్ధి చేస్తాం



(మొదటి తరువాయి) టెంపుల్ టూరిజంగా అభివృద్ధి చేయుటకు సంబంధిత అధికారులు పలు సూచనలు చేశారు.వరంగల్ రాతికోట ద్వారం వద్ద నిలిచిన వర్షపు నీరును పరిశీలించి, నీరు నిలవడానికి కారణాలు అధికారులతో తెలుసుకొని నిల్వ ఉండకుండా సాంకేతికపరంగాచర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.అగం త్తలచెరువును పరిశీలించి చెరువు సుందరికరణ, బోటింగ్, ఫిషింగ్, లైటింగ్ తదితర ఏర్పాటుకు సమగ్ర ప్రణాళికలు చేయాలని మంత్రి అన్నారు.ఖిలా వరంగల్ లో నిర్మించిన కమ్యూనిటీ హాల్ పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కమ్యూనిటీ ప్రజల సౌకర్యార్థం అదనంగా మొదటి అంతస్తు నిర్మించుటకు చర్యలు తీసుకోవాలని జిడబ్ల్యు ఎంసీ కమిషనర్ ను వ ం ం ( తి సూచించారు.పురాతన కట్టడాలుచెట్లు, పిచ్చి మొక్కలతో పేరుకుపోయి వాటి ఆకారం కనబడడం లేదని వెంటనే జంగల్ క్లియరెన్స్ చేయించాలని అధికారులకు మంత్రి ఆదేశించారు.ఈ సందర్భంగా పురావస్తు శాఖ మ్యూజియంలో పరిశీలించిన మంత్రి, పెండింగ్ నిధులు ప్రభుత్వం నుండి మంజూరు చేయిస్తామని, యుద్ధ ప్రాతిపదికన ఇంకనూ మిగిలి ఉన్న పనులను పూర్తిచేసి రాష్ట్ర ముఖ్యమంత్రి సెప్టెంబర్ 9 న జిల్లాకు రాక సందర్భంగా ప్రారంభించుటకు సిద్ధం చేయాలన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పురాతన కాలం నాటి కట్టడాలను పరిరక్షించడం తో పాటు ఖిలా వరంగల్ ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకువచ్చి భక్తులను, పర్యాటకులను ఆకర్షిస్తూ, ప్రభుత్వ ఆదాయం పెరిగేలా అభివృద్ధి పరుస్తామన్నారు.ఖిలా వరంగల్ చుట్టుప్రక్కల ఉన్న కాకటియుల కాలం నాటి 20 గుళ్లను పునరుద్ధరణ చేసి పర్యాటకులు దైవ దర్శనం చేసుకునేలా దేవదాయ శాఖ ద్వారా అభివృద్ధి చేస్తామని, అయ్యగార్లను కూడా నియమిస్తామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్తులు పడావు పడకుండా ప్రజలకు ఉపయోగకరంగా ఉండేలా అభివృద్ధి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన నిధులను రాబట్టుకొంటూ, కేంద్ర ప్రభుత్వం నుండి కూడా రావాల్సిన నిధులను సేకరించి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తామన్నారు.వన



మహోత్సవంలో భాగంగా వరంగల్ కోటలో పెద్ద ఎత్తున మొక్కలు నాటేలా చర్యలు



చేపట్టాలని మంత్రి అధికారులను కోరారు.అనంతరం మంత్రి శంభుని దేవాలయంలో అర్చకులు మంత్రి చే ప్రత్యేక పూజలు నిర్వహింప జేశారు. ఆలయంలోని పలు సమస్యలు సిబ్బంది మంత్రి దృష్టికి తీసుకురాగా, పరిష్కరించాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి,కార్పొరేటర్లు బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, ఓని స్వర్ణలత భాస్కర్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో కృష్ణవేణి,కుడా ప్రాజెక్ట్ అధికారి అజిత్ రెడ్డి,పురావస్తు, మున్సిపల్ కార్పొరేషన్,రెవెన్యూ,ఇరిగేషన్, ఎండోమెంట్, ఎన్పీడీసీఎల్, వైద్య ఆరోగ్య సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# సోషల్ మీడియాలో ఆక్టివ్ గా ఉండాలి

(మొదటి తరువాయి)



చేరుతుందన్నారు.రాహుల్ గాంధీ నేతృత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మన కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కార్యకర్తకు చేరవేయాలి అంటే అది సోషల్ మీడియా తోనే సాధ్యం అవుతుంది అన్నారు.అందుకు మీ పాత్ర ముఖ్యమైనదన్నారు.ప్రభుత్వం తీసుకొస్తున్న కొత్త పథకాలు, విధానాలు గురించి వివరిస్తూ,మీరు పెట్టే ప్రతి పోస్ట్ అందరికి అర్థమయ్యేలా ఉండాలన్నారు. సోషల్ మీడియా లో ఎవరైనా తప్పుడు ప్రచారులు చేస్తే, వెతిరేక పోస్ట్ కి వెంటనే స్పందించి సరైన సమాధానం చెప్పాలన్నారు.ప్రతి కార్యకర్తకు మన అభివృద్ధి పనులు అర్థం అయ్యేలా చేయాలన్నారు.ప్రతి సోషల్ మీడియా వారియర్ పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి, ?గత పాలనకు మన కాంగ్రెస్ పాలనకు ఉన్న తేడా వివరించాలి మన%శీ% చేస్తున్న కార్యక్రమాలు, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఫ్రీ బస్, ఆరోగ్య శ్రీ 5నుండి 10 లక్షలకు పెంపు, 500 రూపాలకే వంట గ్యాస్ ఇలా అమలు చేస్తున్న అన్ని గ్యారంటీలను వివరించాలి.మన కాంగ్రెస్ పార్టీ ప్రజల పార్టీ ప్రతి కార్యకర్తను గుర్తిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ లక్ష్మీనారాయణ నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు గంగ%శీ% నరసింహారెడ్డి,సర్వల నరసింగరాజు, ఉమ్మడి వరంగల్ జిల్లా అధికార ప్రతినిధి మేడ శ్రీనివాస్, డాక్టర్ రాజమౌళి,యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా,జనగా మ పట్టణ అధ్యక్షులు బుచ్చి రెడ్డి, ఆలేటి సిద్దీరాములు, జనగామ మండల అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి,నర్మెట్ట మండల అధ్యక్షులు రాజబోయిన లక్ష్మీనారాయణ , తరిగొప్పుల మండల అధ్యక్షులు, వగలబోయిన యాదగిరి గౌడ్,కొమురవెల్లి మండల అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత– వెంకట చారీ, వైస్ చైర్మన్ కామిడి జీవన్ రెడ్డి, జక్కిడి సుదర్శన్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,నిదిగొండ శ్రీనివాస్,లింగాలఘణపురం మండల అధ్యక్షులు కొల్లూరి శివ, పట్టణ మహిళా అధ్యక్షురాలు జక్కుల అనిత వేణుమాధవ్, కౌన్సిలర్లు: గాదేపాక రామచంద్రం, బోట్ల శ్రీను,చెంచరపు కర్ణాకర్ రెడ్డి, మోటే శ్రీనివాస్, ఉదయ్,యూత్ కాంగ్రెసు రాష్ట్ర అధికార ప్రతినిధి రాకేష్ కృష్ణన్, జంగిటివిద్యనాథ్,వేముల వెంకట్, మాజీ ఎంపిటిసిలు అల్వాల ఎల్లయ్య,రమేష్, మౌనిక యాదవ్,సోషల్ మీడియా కన్వీనర్లు పిట్టల సతీష్,యాసారపు పరశురాములు,నాంపల్లి అశోక్ సలీం మాలిక్,రాజకుమార్,ఆరిఫ్,ప్రవీణ్,రాజేందర్,సుమన్, అంద నాని రమేష్, రాకేష్, బాలరాజు, మహేష్ ముదిరాజ్, కొయ్యాడ రాజు బుర్ర రాజు, సందీప్, జంగిటీ నరేష్,బక్క ప్రవర్ధన్, చిర్ర సాయి,గ్రామ, మండల, జిల్లా పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

### సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికిచేరేలా

# అధికారులు పని చేయాలి



(మొదటి తరువాయి) మండలానికి చెందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అందజేశారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు జరిగిన కొద్ది కాలంలో ఎన్నికల సమయములో ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రైతులకు 2 లక్షల రుణమాఫీ చేసిందని,మహిళలకు ఉచిత బస్ ప్రయాణం తో పాటు 500 కే గ్యాస్ సిలిండర్,ప్రతి ఇంటికి 200 యూనిట్ల విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన అందిస్తున్న ఈ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి డాక్టర్ సీతక్కఅన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా ,బ్లాక్, మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

(మొదటి తరువాయి)

# ఉద్యోగాల క్యాలెండర్ కాదు......! ఉత్తుత్తి క్యాలెండర్.......!!

అని నిరుద్యోగులకు ఇచ్చిన హామీల నుండి తప్పించుకునే క్యాలెండర్ ' అని బీఆర్ఎస్ రాష్ట్ర నేత ఏనుగుల రాకేష్ రెడ్డి వివర్శించారు.ఆదివారం తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన వీడియా సమావేశంలో రాకేశ్‌రెడ్డి మాట్లాడుతూ తమ ఓట్లతో గెలిచి తమ డిమాండ్లపై ఎందుకు స్పందించరని పార్లమెంట్ సమావేశాల సందర్భంగా తెలంగాణ ఎంపీలను నిలదీయాలని ఆయన నిరుద్యోగ యువతకు పిలుపునిచ్చారు.నిరుద్యోగ యువత అధైర్య పడొద్దని, వారికి బీఆర్ ఎస్ పార్టీ అండగా ఉంటుందన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన ఉద్యోగాలను మేమే ఇచ్చినం అని చెప్పుకోవడానికి కాంగ్రెస్ నాయకులకు సిగ్గు అనిపిస్తలేదా? ఈ విషయంలో దమ్ముంటే మాజీ మినిస్టర్ కేటీఆర్ సవాల్ ను స్వీకరించాలని డిమాండ్ చేశారు. జీవో 46 రద్దు చేసే వరకూ పోరాడతామన్నారు. 2 లక్షల ఉద్యోగాలు ఇచ్చేదాక కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. అమాయక యువతను తమ రాజకీయ ప్రయోజనాల కోసం ఊరు వాడ, చేను చెలక తిరిగి కాంగ్రెస్ ను గద్దెనెక్కించి అధికారం ఇస్తే, నేడు అదే యువత తమ సమస్యలను పరిష్కరించమని అడిగితే గద్దెల్లెక్క ఎత్తుకెళ్లి పోలీస్ స్టేషన్ లో బంధిస్తున్నారని, అక్రమ కేసుకు పెడుతున్నారని, ఇది చాల దుర్మార్గమన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ, ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపుకు ప్రధాన కారణమైన యువత, నిరుద్యోగులు, జీవో 46 బాధితులేనన్నారు. జీవో46 భాదితులు ప్రజా భవన్‌కు వెళ్తే అర్ధరాత్రి వారిని కొట్టి అరెస్టు చేశారని.. ప్రజా పాలన అంటే ఇదేనా అని ఏనుగుల రాకేష్ రెడ్డి ప్రశ్నించారు. బీహార్, తమిళనాడు పబ్లిక్ సర్వీస్ కమిషన్ ల జాబ్ క్యాలెండర్ ల లెక్క కూడా తెలంగాణ ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేకపోవడంతో తెలంగాణ పరువు పోయిందని వాపోయారు.పోలీస్ స్టేషన్ లో జీవో 46 బాధితులు 24 గంటలు పోలీస్ స్టేషన్ లోనే నిరాహార దీక్ష చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదని, మీడియాను అనుమతించలేదని, ఎవరిని పరామర్శించే అవకాశం ఇవ్వకుండా పరామర్శిస్తే ఫొటోలు వీడియోలు తియ్యకుండా ఆంక్షలు పెట్టి అరాచక పాలన సాగిస్తున్నారన్నారు. జీవో 46 కేసును 26 సార్లు వాయిదా వేశారని, ఇంత తక్కువ కాల వ్యవధిలో ఇన్నిసార్లు వాయిదా పడిన కేసు బహుశా ఇదేనేమో! రాకేశ్ రెడ్డి వాపోయారు.పెద్ద పెద్ద హోర్డింగ్ లు, పేపర్ లలో ప్రకటనలు వేసి, టీవీల్లో స్టోరీలు వేసి నిరుద్యోగ యువతను కాంగ్రెస్ మోసం చేసిందన్నారు. ఎన్నో ఆశలు పెట్టుకున్న యువతకు అసెంబ్లీ సమావేశాల చివరి రోజు తెల్ల కాగితం మీద జాబ్ క్యాలెండర్ పేరిట ఒక ప్రకటన విడుదల చేశారని, అందులో ఉ మాత్రం శాస్త్రీయత లేదన్నారు. ముఖ్యమంత్రి ఏమో పేగులు మేడలేసుకుంటా.., ఓ మంత్రేమో చెప్పుతో కొడతా., ఇంకో ఎమ్మెల్యేనేమో మీ అంతు చూస్తా అంటున్నాడని, ఇక ఓ ఎమ్మెల్సీ ఏమో ఏం మాట్లాడాలో తెలియక సొంత పార్టీనే బూతులు తిడుతున్నాడని, ఇదంతా చూస్తున్న మాకు, ప్రజలకు ఈ ప్రభుత్వం డిస్కవరి చానెల్లో చూపించే అమెజాన్ అడవిలాగా ఉందనిపిస్తోందని, వారి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల చేష్టలు చూస్తుంటే ఆ అమెజాన్ అడవుల్లోని వింత వింత జీవరాశుల్లాగా కనిపిస్తున్నారనన్నారు. ఇది ప్రజా భవన్, ప్రజల సమస్యలను తీర్చే భవన్, ప్రజల కష్టాలను తీర్చడం, ప్రజల కన్నీరు తుడవడమే ప్రజా భవన్ కర్తవం అని గొప్పలు కొట్టుడు కాదు. నిజంగా చేసి చూపించాలని ఏనుగుల రాకేష్ రెడ్డి డిమాండ్ చేశారు.

# బాధిత కుటుంబాలకు చల్లా ధర్మారెడ్డి పరామర్శ



తరంగాలు ప్రతినిధి/పరకాల:పరకాల పట్టణానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు చందుపట్ల తిరుపతి రెడ్డి తల్లి చందుపట్ల రాధమ్మ దశదినకర్మకు పరకాల మాజీ శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కొద్దిరోజులుగా అనారోగ్యంతో భాదపడుతున్న పరకాల పట్టణ వాస్తవ్యులు చందుపట్ల నరసింహ రెడ్డిని వారి నివాసంలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పరామర్శించారు.ఈ సందర్భంగా వారి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.మాజీ ఎమ్మెల్యే వెంట నివాళులర్పించిన వారిలో పరకాల పట్టణ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



# సీసీ రవీందర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

## అందజేసిన సహచర ఉద్యోగులు




తరంగాలు ప్రతినిధి/వరంగల్:వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని మేడపల్లి కి చెందిన సెర్ప్ సిసి ఈలసాగరపు రవీందర్ ఇటీవల మృతి చెందాడు. ఆదివారం రవి కుటుంబ సభ్యులు నిర్వహించిన దశదిన కర్మలకు ఉమ్మడి వరంగల్ జిల్లాలోని సహచర ఉద్యోగులందరూ పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జిల్లా ఉద్యోగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సేకరించిన రూ. 43వేలు ఆర్థిక సహాయాన్ని రవి కూతురుకు అందజేయడం జరిగింది.ఈ పరామర్శలో జిల్లా ఉద్యోగుల సంఘాల ప్రతినిధులు గడ్డి అశోక్ ,సురేష్,లవ కుమార్, గోలి కొమురయ్య,ఉమ్మడి జిల్లా డిపిఎం చంద్రశేఖర్,ఏపీఎంలు కిరణ్, ధర్మేందర్,వేణుగోపాల్,ప్రేమ్రాజ్,రవీందర్ సీసీలు పద్మ,శ్రీలత,శోభ, శారద, సురేష్,రాజయ్య,కృష్ణమూర్తి,కట్టయ్య, కాంతయ్య,వెంకట్, వనమ్మ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ను కలిసిన వడ్డెర సంఘం కమ్యూనిటీ సభ్యులు



తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గుండ్ల సింగారం వడ్డెర సంఘం అధ్యక్షుడు సూర సుమన్ అధ్యక్షతన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ దొమ్మటి సాంబయ్య ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు కలిశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు తో మాట్లాడుతూ నియోజవర్గ పరిధిలోని గుండ్ల సింగారం ఇంద్రమ్మ కాలనీ గణేష్ నగర్ లో సుమారు 440 పైగా వడ్డెర కుటుంబాలు నివాసం ఉంటున్నారు.ప్రతినెల మొదటి వారంలో రోడ్లపై మరియు చెట్ల కింద కుల సంఘం చిట్టి 1000 మందితో నిర్వహించడం జరుగుతుందని సంఘం కమ్యూనిటీ హాల్ లేకపోవడంతో వర్షాకాలం అనేక సందర్భాల్లో ఇబ్బందులకు గురవుతున్నామని వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ కు భూమి కేటాయించి కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇవ్వాలని ఎమ్మెల్యే ను కోరారు.ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ ను నిర్మించుకొనుటకు త్వరలోనే భూమి కేటాయించి,కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు వడ్డెర సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గండికోట సంపత్,పశ్చిమ నియోజకవర్గ అధ్యక్షులు వల్లెపు శ్రీనివాస్,పట్టణ నాయకులుగండికోట బాబు,కుల సంఘం నాయకులు వల్లెపు జంపయ్య, బొంత ప్రభాకర్,బొంత సుధాకర్,ఆలకుంట లక్ష్మణ్,ఆలకుంట రాజేల్, తదితరులు పాల్గొన్నారు.



# యువ నేతాజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 327వ రోజు అన్నదానం



తరంగాలు ప్రతినిధి/వరంగల్: యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పరకాల పట్టణం ,హనుమకొండ జిల్లాకు చెందిన వంగర రాజు-ప్రియాంక దంపతుల కుమారుడు వంగర వర్షిత్ పుట్టినరోజు సందర్భంగా వంగర రాజుప్రియాంక దంపతుల సహకారంతో లూయిస్ ఆదర్శ అంధుల పాఠశాల ఆటోనగర్,వరంగల్‌లో ఉన్న చిన్నారులకు 327వ రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వంగర రాజు-ప్రియాంక,వంగర వర్షిత్,వంగర అక్షర,యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షులు కొత్తకొండ అరుణ్ కుమార్,వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు,కానిస్టేబుల్ బొట్టు కమలాకర్,కోలా రాజేష్,ప్రభుత్వ ఉపాధ్యాయుడు గజ్జెలసుమన్,అలువల పృథ్వి,ఉప్పరపల్లి రాజ్ కుమార్,మునిగాల రాంప్రసాద్,సృజనజ్యోతి, భావన,బిటుకూరి యాకయ్య,పాలకుర్తి విష్ణు, ఎస్.కె ముస్తఫా,లీగల్ అడ్వైజర్ రాచకట్ల కృష్ణ, ఊరటి రవికుమార్,యాద రవి కుమార్,చెలిమల్ల అశోక్ కుమార్,తూనం రాము,సి.ఐ.ఎస్.ఎఫ్ కానిస్టేబుల్ వైనాల రమేష్,మోడెం రాజశేఖర్ గౌడ్, నాగవెల్లి కార్తిక్ పాల్గొన్నారు.

# మనసులో పుట్టి మట్టిలో కలిసిపోయేది స్నేహం

## విశ్వవిద్యాలయ పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి



తరంగాలు ప్రతినిధి/వరంగల్: స్నేహమంటే మనసులో పుట్టి మట్టిలో కలిసిపోయేది అని విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి అన్నారు. ఆదివారం అనురాగ్ హేల్పింగ్ సొసైటీ ఆద్వర్యంలో కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు డాక్టర్ అనితా రెడ్డి హన్మకొండ బాలసముద్రం లోని ఆనందనిలయం అనాధ బాలికల ఆశ్రమంలో స్నేహితుల దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అనితా రెడ్డి పిల్లలకు ఫ్రెండ్ షిప్ బాండ్ల ను కట్టి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం అనితా రెడ్డి మాట్లాడుతూ ఇక్కడ అనాధ పిల్లలన్న భావన కలుగకుండా అన్నీ జరుపుతానని అన్నారు. ,స్నేహం చేయడానికి తొందరపడవద్దు ఒకసారి చేశాక ఎప్పటికి వదలద్దు అని,జీవితంలో తల్లిదండ్రులని, తోబుట్టువులని బంధువుల్ని మనం ఎంచుకోలేము మన పుట్టుకకు ముందే అన్ని బంధాలు ఉంటాయి. ఒక్క స్నేహితులు తప్ప, వాళ్ళని మాత్రం మనం ఎంచుకుంటాం అని అన్నారు.ఆనందంలో తోడున్నా లేకపోయినా నీకు ఎదురయ్యే ఆపదలో ముందు మేమున్నాం అని చెప్పేది స్నేహితులు ఒక్కరేనని ఇక్కడ అందరూ కలిసి మెలిసి ఉండాలని అన్నారు. డబ్బు లేని వాడు పేదవారు కాదు . స్నేహితులు లేనివారు పేదవారని స్నేహం వెలకట్టలేని ఆనందాన్నిస్తుంది మనసులో మాటల్ని ఎవరితో నిర్భయముగా, నిస్సంకోచంగా నమ్మకంగా పంచుకోగలమో వారే నిజమైన స్నేహితులని అన్నారు.అందరికి స్నేహితుల రోజు శుభాకాంక్షలు తఎంతెలిపారు.

# సెర్ప్ వార్షిక ఆడిట్ తోనే అక్రమాలకు చెక్

## డిఆర్డిఏ ఫైనాన్స్,పెన్షన్ విభాగం అధికారి పరమాత్మ



తరంగాలుప్రతినిధి/వర్ధన్నపేట:సర్ప్ వార్షిక ఆడిట్ తోనే గ్రామ,మండల సమైక్యలలో అక్రమాలకు ఎలాంటి ఆస్కారం లేకుండా చెక్ పెట్టవచ్చని డిఆర్డిఏ ఫైనాన్స్,పెన్షన్ విభాగం జిల్లా అధికారి పరమాత్మ అన్నారు. మండలంలోని బృందావన మండల మహిళా సమైక్య కార్యాలయంలో పర్వతగిరి, రాయపర్తి, వర్ధన్నపేట, సంగెం మండలాల గ్రామ, మండల సమైక్యలకు ఆడిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పరమాత్మ మాట్లాడుతూ... ప్రభుత్వ నిబంధనల ప్రకారం డిఆర్డిఓ కౌసల్యదేవి ఆదేశానుసారం జిల్లాలోని అన్ని మండలాల్లో గల గ్రామ, మండల సమైక్యల 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రికార్డులను సెర్ప్ అధికారులతో ఆడిట్ చేయించడం జరుగుతుందని తెలిపారు. ఆడిట్ అధికారులు గుర్తించిన లోపాలు దిద్దుబాట్లకు శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ ఆడిట్ కార్యక్రమంలో ఓరుగల్లు సమైక్య, వర్ధన్నపేట ఎమ్మెస్ అధ్యక్షురాలు ఎడ్ల అరుణ, వర్ధన్నపేట పర్వతగిరి సంగెమ్ ఏపీఎంలు వీర్ల వేణు, కృష్ణమూర్తి, సీసీలు రమేష్,వివిధ మండలాల మండల సమైక్య సహాయకులు, వివోల అధ్యక్ష కార్యదర్శులు వివో ఏలు కత్తి స్రవంతి, హైమ, యాకలక్ష్మి, స్వప్న ,ఆకుల స్రవంతి, మండల సమైక్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు

# మంత్రి సీతక్క పరామర్శ



**తరంగాలుప్రతినిధి/గోవిందరావుపేట:**గోవిందరావుపేట మండలం మోట్ల గూడెం గ్రామానికి చెందిన కుర్సం కన్నయ్య అనారోగ్యం తో భదపడుతుండగా రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క వారిని పరామర్శిం చారు.అనంతరం పసర గ్రామములో శ్రీ సమ్మక్క సారలమ్మ పూజారి కాక సంపత్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మొద్దుల గూడెం



గ్రామానికి చెందిన పిట్టల నర్సయ్య ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదంలో దగ్ధం కాగా వారి కుటుంబాన్ని రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పరామర్శించి 50 కిలోల బియ్యంతో పాటు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్,కాంగ్రెస్ పార్టీ జిల్లా, బ్లాక్,మండల గ్రామ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన

### వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



**తరంగాలు ప్రతినిధి /వర్ధన్నపేట:** వర్ధన్నపేట మండల పరిధిలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన అన్నారం రామరాజు తండ్రి పెంటయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి పెంటయ్య భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అదే గ్రామానికి చెందిన రాసూరి అయ్యాలు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.అనంతరం చెన్నారాం గ్రామానికి అమ్మరాజు కొమ్మాలు విద్యుత్ షాక్ తో మరణించడంతో ఆయన భౌతిక దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.అదే గ్రామానికి చెందిన మందా సారంగపాణి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేషారు.ఎమ్మెల్యే వెంట వర్ధన్నపేట మండలం మాజీ జెడ్పిటిసి కమ్మగొని ప్రభాకర్ గౌడ్,శ్రీపాద సతీష్,మాజీ ఎంపీటీసీ బర్ల బాబు, మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ,యూత్ నాయకులు బర్ల సతీష్ ,నాంపల్లి యాదగిరి దాడి రాజు మధుకర్, రాజు,రామ్మూర్తి,అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 14వ డివిజన్ రెడ్డిపాలెం గ్రామ శాఖ అధ్యక్షుడు బాల రాంరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు బాధితున్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి అనంతరం అదే గ్రామానికి చెందిన నాగపురి ఉప్పమ్మ ఇటీవల అనారోగ్యంతో బాధపడుతు మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేషారు. అనంతరం మడికొండ 64 వ డివిజన్ కు చెందిన కాజీపేట ప్యాక్స్ డైరెక్టర్ దువ్వ శ్రీకాంత్ నానమ్మ దువ్వ కొమురమ్మ అనారోగ్యంతో చెందగా మృతురాలి భౌతిక దేహానికి ఎమ్మెల్యే నాగరాజు పూలమాలవిసి నివాళు లర్పించారు.ఎమ్మెల్యే వెంట స్థానిక డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు మహిళా నాయకులు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో శాశ్వత అభివృద్ధి పనుల అంచనా

# ప్రణాళికలను సిద్ధం చేయాలి

- ●చారిత్రాత్మకమైన దేవుళ్ల గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు తెలియచేసే విధంగా ఉండాలి.
- ●అణువణువునా దేవతల ఆధ్యాత్మిక కనబరిచే విధంగా ఈ ప్రాంతాన్ని రూపొందించాలి...
- ●రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క....





**తరంగాలు ప్రతినిధి/ములుగు:** మేడారంలో శాశ్వత అభివృద్ధి పనుల అంచనా ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. ఆదివారం ఐటిడిఏ గెస్ట్ హౌస్ లో 2024 శ్రీ సమ్మక్క సారలమ్మ మేడారం జాతర ఖర్చులు,మేడారం అభివృద్ధి కార్యక్రమాలపై రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పి.ఓ. చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, డి ఎఫ్ ఓ రాహూల్ కిషన్ జాదవ్, ఆర్డీఓ కే. సత్యా పాల్ రెడ్డి లతొ సమీక్షా సమావేశం నిర్వహించినారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో క్యూలైన్స్ పై షెడ్స్ నిర్మాణం చేపట్టాలని, గిరిజన పూజారుల నుంచి అభ్యంతరాలు తలెత్తితే వారికి అర్థమయ్యేలా పిపిటిల ద్వారా వివరాలను ప్రదర్శించాలని తెలిపారు.వర్షాకాలం తర్వాత అక్టోబర్ మాసం నుంచి పనులు సాఫీగా జరుగుతాయని తెలిపారు.అందరూ అధికారులు కలిసి సమన్వయం తో జాతర విశిష్టత తెలియజేసే విధంగా పనిచేయాలి. అధికారులు మనస్ఫూర్తితో విధులు నిర్వర్తించాలని మేడారం జాతరకు వచ్చే భక్తులకు అణువణువునా సమ్మక్క సారమ్మ దేవతల ఆధ్యాత్మిక కనబరిచే విధంగా ఈ ప్రాంతాన్ని రూపొందించాలని, జంపన్న వాగు పరిసర ప్రాంతాలను కూడా అభివృద్ధి చేయాలని, మేడారం జంపన్న వాగు పరివాహక ప్రాంతం చుట్టూ చెట్ల పెంపకం, పార్క్స్, హట్స్ ఏర్పాట్లకు సంబంధించి సలహాలు సూచనలు అందించాలని తెలిపారు.మేడారం జాతర అభివృద్ధి పనులను అంకితభావంతో నిర్వర్తిం చాలని,రాబోయే జాతరలో మహా అద్భుతాన్ని సమక్క - సాలమ్మ సన్నిధిలో ఆవిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు.గత జాతరలో జరిగిన లోపాలను సమస్యలను దృష్టిలో ఉంచుకొని అలాంటివి మళ్లీ పునరావృతం కాకుండా చూసుకోవడానికి సమస్యలను పరిష్కరించడానికి వాటికి సంబంధించిన ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మేడారం ప్రాంతంలో సమ్మక్క సారలమ్మ స్మృతి వనం, క్యూ లైన్ డెవలప్మెంట్ , జంపన్న వాగు చుట్టూ పార్కింగ్ ఏర్పాటు చేయాలని , కాటేజెస్ నిర్మాణం, పార్కుల ఏర్పాటు వంటి అంశాలపై అధికారులతో సుదీర్ఘ రివ్యూ సమావేశం జరిగినది. మేడారం అభివృద్ధి పై మంత్రి దిశా నిర్దేశం చేసారు. 5 వ తేదీ నుండి 9 వ తేది వరకు ఐదు రోజులు నిర్వహించనున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో అధికారులు తలుచుకుంటే ఏదైనా చేయవచ్చు అని నిరూపించే విధంగా కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించాలని సూచించారు. అద్భుతంగా తీర్చిదిద్దిన గ్రామాన్ని , ఆ గ్రామ ఇంచార్జీ అధికారికి స్వతంత్ర దినోత్సవం రోజున సత్కరించడం జరుగుతుందని తెలిపారు. అధికారులకు ఎంత మంచిగా పని చేస్తే అంత మంచి పేరు వస్తుందని , అలాంటివారు చరిత్రలో నిలిచిపోతారని చేసిన పనికి తప్పకుండా ఫలితం ఏదో ఒక రూపంలో వస్తుందని, వెనుకబడ్డ ములుగు జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చిదిద్దడంలో అధికారులు కీలకపాత్ర పోషించాలని మంత్రి సూచించారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థానిక మంత్రి సలహాలు సూచనలు ఆదేశాల ప్రకారం జిల్లా యంత్రాంగం కలిసికట్టుగా 2024 లో జరిగిన జాతరను విజయవంతం చేశారని అన్నారు. తాత్కాలిక అభివృద్ధి పనులు కాకుండా సమగ్ర అభివృద్ధి పనులు మేడారం ప్రాంతం లో జరగాలని వాటికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.అనంతరం మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఎండోమెంట్ అధికారులు అభివృద్ధి కోసం 28 ఎకరాల భూమిని అందించడం జరిగిందని, ఆ ప్రాంతంలో చేయాల్సిన అభివృద్ధి పనులు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. చారిత్రాత్మకమైన దేవుళ్ళ గొప్పతనాన్ని భవిష్యత్తు తరాలకు చూపించే విధంగా మేడారం లో ఒక గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని దానికి అందరూ సహకరించాలని కోరారు.అమ్మవార్ల గద్దెల ప్రాంగణంలో జరగాల్సిన అభివృద్ధి పనులపై పూజారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తామని, మేడారం ప్రాంతానికి వచ్చే భక్తులకు పర్యాటకులకు మంచి ఆహ్లాదాన్ని కలిగించే వాతావరణాన్ని కల్పిస్తామని ఆమె పేర్కొన్నారు.గత జాతరలో ప్రభుత్వం 110 కోట్ల రూపాయలను అభివృద్ధి పనుల కోసం కేటాయించిందని, వాటిలో సివిల్ వర్క్స్ కు 66 కోట్లు, జాతర నిర్వహణకు 24 కోట్లను ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. మరో 20 కోట్ల రూపాయలను ఇప్పుడు జరిగే అభివృద్ధి పనుల కోసం ఉంచామని, బడ్జెట్ సమావేశాలలో ఐటిడిఏ బడ్జెట్ నుంచి మరో 50 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని వాటిని కూడా శాశ్వత అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని మంత్రి తెలిపారు.మన నేషనల్ హైవే ను సమ్మక్క సారలమ్మ కారిడార్గ్ గా అభివృద్ధి చేయాలని , వివిధ ప్రాంతాలలో పార్కింగ్ స్థలాలలో జిల్లాలలోని పర్యాటక కేంద్రాలు చారిత్రాత్మక ప్రదేశాల గూర్చి తెలిసే విధంగా, వచ్చే పర్యాటకులను భక్తులను ఆకర్షించే విధంగా చిహ్నాలు, థీమ్స్ ను ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాకు వచ్చే పర్యాటకులు ఎక్కువగా ప్లాస్టిక్ వినియోగిస్తున్నారని రాబోయే రోజుల్లో ప్లాస్టిక్ నిషేధం పై ఒక ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేసి ప్లాస్టిక్ రహితంగా ఏర్పాటు చేస్తామని నిర్ణయం తీసుకున్నామని అన్నారు. జాతరకు వచ్చే రహదారులకు ఇరువైపుగా పండ్ల చెట్ల పెంపకం చేపట్టాలని అదేవిధంగా రైతులకు పండ్ల చెట్లఎంపకంపై అవగాహన కల్పిస్తున్నామని మంత్రి తెలిపారు.జాతర కు వచ్చే రహదారులు ఎత్తు పల్లాలు లేకుండా సమాంతరం చేస్తూ రోడ్డు విస్తరించడం జరుగుతుందని , విఐపి మార్గం కూడా శాశ్వత అభివృద్ధితో నిర్మాణం జరుగుతుందని, కల్వపల్లి , ఊరట్టం గ్రామం నుంచి వచ్చే రహదారిని 12 కోట్ల రూపాయల పంచాయితీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. గద్దెల ప్రాంగణం నుంచి జంపన్న వాగు వరకు సిసి రోడ్డు నిర్మాణం కూడా త్వరలోనే జరుగుతుందని ఆమె పేర్కొన్నారు.ఈ సమావేశం ల ఎస్సీ ఎన్పీడీసీఎల్ మల్చుర్, ఎస్సీ ఆర్డబ్ల్యూఎస్ మల్లేశం, ఈ ఈ ఆర్ అండ్ బి వెంకటేశ్, ఈ ఈ పంచాయతీ రాజ్ అజయ్ కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ వీరభద్రం, ఎండోమెంట్ ఈ ఓ రాజేందర్, మండల ప్రత్యేక అధికారి డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, జిల్లా పర్యటక శాఖ అధికారి సూర్య కిరణ్ తాడ్వాయి తహసిల్దార్ రవీందర్, ఎంపీడీవో, సుమన వాణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.